ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 21.02.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముస్లింలను బీసీల్లో నుంచి తొలగిస్తేనే రిజర్వేషన్ల ఆమోదానికి ప్రయత్నిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు.
2. కృష్ణా జలాలలో రాష్ట్రం వాటాను సాధించుకోవడంపై రాష్ట్ర మంత్రులు దృష్టి పెట్టాలని మాజీ మంత్రి, BRS నాయకుడు జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు.
3. తెలంగాణ ఆర్టీసీ కొనుగోలు చేసే 2 వేల 800 ఎలక్ట్రిక్ బస్సులకు రాయితీ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

---

**బండి సంజయ్**

కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు. పెద్దపల్లి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల ప్రచారం కార్యక్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ముస్లింలను బీసీల్లో కలిపారని, ముస్లింలను బీసీల్లోనుంచి తొలగిస్తేనే రిజర్వేషన్ల

ఆమోదానికి ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్ల క్రమహబద్దీకరమ పథకం పేరుతో 50 వేల కోట్ల రూపాయల దోపిడికి ప్రయత్నిస్తోందని బండి సజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు ఇచ్చిన నిధుల విషయమై ఎక్కడైనా చర్చకు సిద్దమని బండి సంజయ్ సవాలు విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని వర్గాల ఓటర్లు బీజేపీకి మద్దతు ఇస్తున్నారని మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**EDITOR**

-----------------------

**పురంధేశ్వరి**

తెలంగాణలో ఆయూష్ మాన్ భారత్ కార్యక్రమాన్ని అమలు చేయడం లేదని విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యురాలు పురంధేశ్వరి ఆరోపించారు. ఈ రోజు ఆమె కరీంనగర్ లో జరిగిన వికసిత్ భారత్ బడ్జెట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం పేదలు, వృద్దులను వంచిస్తోందని ఆమె అన్నారు. కుల గణనలో ముస్లింలను బీసీల్లో చేర్చే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకోవాలని ఆమె కోరారు.

**డెస్క్**

------------------------

**BRS**

కృష్ణా జలాలలో రాష్ట్రం వాటాను సాధించుకోవడంపై రాష్ట్ర మంత్రులు దృష్టి పెట్టాలని మాజీ మంత్రి, BRS నాయకుడు జగదీష్ రెడ్డి డిమాండు చేశారు. హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వాటా

కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తీసుకువెళ్ళుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాన్ని విమర్శించటం మానుకుని, రాష్ట్రానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ధోరణి వల్ల రాష్ట్రంలో తాగు, సాగు నీటికి ఎద్దడి ఏర్పడిందని, రాష్ట్రానికి కృష్ణా జలాల్లో తగిన నీతి వాటా దక్కక పోవటానికి కాంగ్రెస్ ,బీజేపీ లే కారణమని ఆయన్ ఆరోపించారు. పదేళ్ళ BRS పాలనలో ఎప్పుడూ, సాగు తాగు నీళ్లకు ఇబ్బంది పడలేదని ఆయన గుర్తు చేశారు.

**MSL**

----------------------

**UTTAM KUMAR REDDY ON KRISHNA WATER**

కాగ గత బీఆర్ ఎస్ ప్రభుత్వం వల్లే కృష్ణా జలాల నీటివాటాలో తెలంగాణకు అన్యాయం జరిగిందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆయన నిన్న హైదరాబాద్ సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేటాయించిన నీటి కంటే ఎక్కువ నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిందని.... కాంగ్రెస్ పార్టీ అధికారలోకి రాగానే కృష్ణా నది నీటిలో తెలంగాణకు 500 టీఎంసీలు కావాలనే వాదన వినిపించామని తెలిపారు.

**DESK**

------------------------

**AKRAMA LAY OUTLU**

లే అవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిన్న కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 'తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్‌అప్రూవ్డ్ అండ్ ఇల్లీగల్ లేఅవుట్ రూల్స్ 2020'కి సవరణలు చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జరిపిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అందులో పొందుపరచారు.

**DESK**

-----------------------

**JNG BETI BACHAVO BETI PADAVO**

బేటి బచావో బేటి పడావో పథకం ఆడపిల్లల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో నిర్వహిస్తోందని జనగామ జిల్లా సంక్షేమ అధికారిని దోర్నాల ఫ్లోరెన్స్ తెలిపారు. జిల్లాలో అమలవుతున్న బేటి బచావో బేటి పడావో పథకం గురించి ఆకాశవాణి ప్రతినిధి బండారి నర్సింగరావు కి వివరిస్తూ దోర్నాల ఫ్లోరెన్స్ ...

**-----------వాయిస్ బైట్-----------**

**పిటిసి, జనగామ జిల్లా.**

------------------------

**PC GHOS COMMISSION VICCHARANA**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ పనుల్లో జరిగిన అవకతవకలు గుర్తించేందుకు ఏర్పాటైన పీసీ ఘోష్ కమీషన్ మలిదశ బహిరంగ విచారణను వచ్చే సోమవారం నుంచి ప్రారంభిస్తుంది. గత నెలలో పలువురిని విచారించి, వాంగ్మూలాలు నమోదు చేసిన

కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ఎల్లుండి ఎల్లుండి కొల్ కత్తా నుంచి హైదరాబాద్ చేరుకుంటారు. సోమవారం నుంచి జరిగే విచారణలో... గత ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్‌లు అధికారులు, మాజీ ఈఎన్సీలు సహా కీలక వ్యక్తులను కమిషన్ విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఫిబ్రవరి నెలతో ముగియనున్న కమిషన్ గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

**DESK**

--------------------------

**RAMZAN SHOPS OPEN**

రంజాన్ పండగను పురస్కరించుకుని మార్చి 2వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు హైదరాబాద్ లో దుకాణాలు, సముదాయాలు 24 గంటలూ తెరిచేందుకు అనుమతిస్తూ కార్మికశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. చట్టంలోని నిబంధనల ప్రకారం రోజుకి 8 గంటలు లేదా వారానికి 48 గంటలకు మించి పనిచేసినపుడు ఆ ఉద్యోగులు, కార్మికులకు సాధారణ వేతనం కన్నా రెండింతలు చెల్లించాలని సూచించారు. సెలవుల్లో పనిచేసిన కార్మికులకు ప్రత్యామ్నాయ సెలవు ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు రాత్రివేళల్లో పనిచేసేందుకు జీవో నెంబరు 476 కు లోబడి అనుమతి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**DESK**

----------------------

**PM E DRIVE ELECTRIC BUSES TSRTC**

తెలంగాణ ఆర్టీసీ కొనుగోలు చేసే 2 వేల 800 ఎలక్ట్రిక్ బస్సులకు రాయితీ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. హైదరాబాద్ లో నడుపుతున్న డీజిల్ బస్సుల స్థానంలో వీటిని నడిపేందుకు ఆర్టీసీ పీఎం ఈ–డ్రైవ్ పథకం కింద కొనుగోలు చేసేందుకు కేంద్రానికి దరఖాస్తు చేసింది. దరఖాస్తు పరిశీలించిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ఇందుకు అనుమతిచ్చింది. దేశవ్యాప్తంగా 40 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న 9 నగరాల్లో వీలైనన్ని ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ–డ్రైవ్ పథకం ప్రారంభించింది. ఈ పథకం కింద హైదరాబాద్ లో నడిపేందుకు తెలంగాణ కు 2వేల 800 బస్సులు ... బెంగళూరు లో నడిపేందుకు కర్ణాటక ఆర్టీసీ కి 7 వేల బస్సులకు సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది.

**DESK**

---------------------

**SRD PM SHREE SCHEME**

పాఠశాలల్లో విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలు విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించటమే లక్ష్యంగా రూపొందించిన ప్రధాన మంత్రి శ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు కోరారు. జిల్లాలో ఎంపిక చేసిన 44 పాఠశాలలకు 73.32 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన ఈ రోజు తెలిపారు. పీఎం శ్రీ నిధులతో పాఠశాలల్లో డిజిటల్ బోధనకు పరికరాలు, విద్యుత్ లైట్ల ఏర్పాటు.. వంటగదులు నిర్మాణం... డస్ట్ బిన్

లు, పర్యావరణహితమైన సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందని డీఈవో తెలిపారు

**SANGAREDDY. PTC**

-------------------------

**NRML MAHILA SADHIKARATA BYTE**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారతపై ఈనెల 24 నుండి 28 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ చెప్పారు. మహిళల ఆర్థిక ప్రణాళిక, పొదుపు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం, గృహ రుణాలు, ఉద్యోగినులకు, స్వయం ఉపాధి పొందాలనే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన ఆకాశవాణి తో చెప్పారు.

**-------RAM GOPAL VOICE BYTE----**

**PTC NRML**

--------------------------------

**PM MKB**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతోపంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఎల్లుండి ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 119 వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార శాఖ మంత్రిత్వశాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఈ కార్యక్రమం అనువాదం

ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**DESK**

----------------------------

**NLG DONGA ARREST**

దేశ వ్యాప్తంగా పలు దొంగతనాలతో సంబంధం ఉన్న అంతర్రాష్ట్ర దొంగ .... ధార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ను నల్గోండ జిల్లా పోలీసులు అరెస్టు చేసారు. అతని వద్ద నుంచి చోరీ చేసిన 25 లక్షల రూపాయల నగదు రికవరి చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని హైదారాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై కొద్ది రోజుల క్రితం ఒక ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి 25 లక్షల రూపాయల దొంగతనం జరిగింది. ఈ కేసులో లభించిన సాక్ష్యాలతో థార్ గ్యాంగు సభ్యులుగా తేలడంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడిని అరెస్టు చేసామని ఆయన తెలిపారు.

**PTC NLG**

------------------------

**KTR PITEETION**

ఎలాంటి సాక్ష్యాలు, ఆధారాల్లేకుండా తనపై ముషీరాబా ద్, బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారని, వాటిని కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. 2023, నవంబర్ 27న ఎన్నికల ప్రచార ర్యాలీలో భాగంగా

బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బంది కలిగించారంటూ అప్పటి ముషీరాబాద్ ఏ ఎస్ఐ ఆర్.ప్రేమ్‌కుమార్ చేసిన ఫిర్యాదుతో ఒక కేసు నమోదయ్యింది.

**DESK**

-----------------------------------